# బీఆర్‌ఎస్‌తోనే మరింత అభివృద్ధి

- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు

భువనగిరి అర్బన్, నవంబర్ 18 : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే మరింత అభివృద్ధి సాధ్యమని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. యూత్ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి మోతె మనోహర్, కాంగ్రెస్‌కి చెందిన తుమ్మల వినోద్, 8వ వార్డు కార్యకర్తలు 80 మంది శనివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడకు ముందు.. ఏర్పడిన నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. హైదాబాద్‌కు అతి చేరువలో ఉన్న ఈ ప్రాంతం అత్యంత వేగంగ్గ అభివృద్ధికి నోచుకుందని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాంత యువతకు ఉపాధి కల్పించేందుకు ఐటీ హబ్‌ను మంజూరు చేశారని తెలిపారు. అభివృద్ధి చేసే బీఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పంగరెక్క స్వామి, ఇట్టబోయిన గోపాల్, ఎడ్ల వెంకట్‌రెడ్డి, సమ్మి, బబ్లూ, కుతడి సురేశ్, షేక్ మజార్‌పాష, మహేందర్‌రెడ్డి, శివ, లోకేశ్, భవానీప్రసాద్, పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి మోతె మనోహర్‌ను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



కార్యకర్తలకు గులాబీ కండువాను కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు గోలి పింగల్‌రెడ్డి

## బీఆర్‌ఎస్‌లో చేరికలు

బీబీనగర్, నవంబర్ 18 : బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు 50 మంది శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోళి పింగళ్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి బీబీనగర్‌లో చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో మండల కోఅప్షన్ సభ్యుడు ఎండీ.అక్బర్, పట్టణాధ్యక్షుడు నారగోని మహేశ్, పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షుడు ఎండీ మోయిన్, యువజన విభాగం మండలాధ్యక్షుడు ఎలుగల నరేందర్, నాయకులు బొర్ర వెంకట్‌రెడ్డి, కుశంగుల మురళి, కుశంగుల రాం, అస్లాం, మనోజ్ పాల్గొన్నారు.

## వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం హోం ఓటింగ్

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 18 : వయోవృద్ధులు, దివ్యాంగులకు ఈనెల 21, 22, 23న ఎన్నికల కమిషన్ హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించినట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్స్, పోలీసు అధికారులకు హోమ్ ఓటింగ్ ఏర్పాట్లపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గం నుంచి 316 మంది, ఆలేరు నియోజకవర్గం నుంచి 309 మంది 12-డీ ఫాం ద్వారా హోమ్ ఓటింగ్ వేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం నియోజకవర్గానికి 4 టీములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక టీములో ప్రిసైడింగ్ ఆఫీసర్, మైక్రో అబ్జర్వర్, పోలీసు ఆఫీసర్ ఉంటారని, ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ సమయం ఉంటుందని తెలిపారు. రిటర్నింగ్ అధికారులు హోమ్ ఓటింగ్ షెడ్యూలు వివరాలు పోటీ చేసే అభ్యర్థులకు తెలియపరుస్తారని, అదేవిధంగా ఓటర్లకు బూత్ లెవల్ అధికారుల ద్వారా ముందుగానే తెలియపరచాలని సూచించారు. ఓటరు ఇంట్లో లేకపోతే 23న రెండోసారి వస్తారని, అదే చివరి అవకాశమని తెలిపారు. కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్స్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

బీబీనగర్, నవంబర్ 18 : మండలంలోని గూడూరు, జైనపల్లి, కొండమడుగు, మహదేవ్‌పూర్, పడమటిసోమారం, వెంకిర్యాలలో పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎక్స్‌పెండీచర్ అబ్సర్వర్ రాకేశ్‌కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో వసతుల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.



గూడూరులో అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా ఎక్స్‌పెండీచర్ అబ్సర్వర్ రాకేశ్‌కుమార్



వలిగొండ : వేములకొండలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనితారెడ్డి



బీబీనగర్ : మండల కేంద్రంలో ఓటు అభ్యర్థిస్తున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

# బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

వలిగొండ, నవంబర్ 18 : ఎమ్మెల్యే ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి పైళ్ల వనితారెడ్డి శనివారం మండలంలోని వేములకొండ, వెంకటాపురం, ముద్దాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ బోడ లక్ష్మమ్మ బాలయ్య, ఎంపీటీసీ సామ రాంరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, నాగేశ్, ఆకుల వెంకన్న, ఎలగందుల రవీందర్ పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని అన్నంపట్ల గ్రామంలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, బీబీనగర్‌లో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అద్యక్షుడు మల్లగారి శ్రీనివాస్‌తో పాటు బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నారగోని మహేశ్, పర్వతం శ్రీశైలం, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు కాసుల సత్యనారాయణగౌడ్, నాయకులు మంగ అశోక్, సన్నిబోయిన ప్రసాద్, ఎండీ అక్బర్, పిట్టల శ్రీనివాస్, గుంటిపల్లి లక్ష్మీనారాయణ, ఆంజనేయులు శర్మ, రొడ్డ శ్రీనివాస్ పాల్గొన్నారు.

భువనగిరి సిటీ : పట్టణంలోని 2వ వార్డులో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ వార్డు అధ్యక్షుడు బాల్‌రాజు, నాయకుడు నాగారం నీరజ్, తొర్రి సుధాకర్, దండు రాజశేఖర్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని 12వ వార్డులో బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, కౌన్సిలర్ దేవరాయ కుమార్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు తడక రమేశ్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సీత వెంకటేశం, గునిగంటి మల్లేశంగౌడ్, సోషల్ మీడియా పట్టణ కన్వీనర్ యశ్వంత్ పాల్గొన్నారు.



భువనగిరి సిటీ : పట్టణంలోని రెండో వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు



బీబీనగర్ : అన్నంపట్లలో ఓటు అభ్యర్థిస్తున్న రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి



బీబీనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని 12వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నాగిరెడ్డిపల్లిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

## ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే..

భువనగిరికలెక్టరేట్, నవంబర్ 18 : ప్రజలంతా బీఆర్‌ఎస్ పార్టీకి మద్దత్తుగా నిలుస్తున్నారని, గ్రామాల్లో ప్రజల నుంచి ఆదరణ పెరిగిందని బీఆర్‌ఎస్ నాయకులు చెబుతున్నారు. శనివారం మండలంలోని నాగిరెడ్డిపల్లి, రామచంద్రాపురం, పెంచికల్‌పహాడ్, నందనం, తాజ్‌పూర్, అనంతారం, హన్మాపురం, బొల్లేపల్లి, సూరేపల్లి, కూనూరు, చందుపట్ల, కేసారం, బండసోమారం, వీరవెల్లి, ముత్తిరెడ్డిగూడెంలో బీఆర్‌ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు.